# 3

## సంఘము :

# దాని ఆరోగ్యకరమైన ప్రసంగం

### నిశ్చితమైన విధానంలో

1. **అరుదైన మినహాయింపులతో, దైవప్రేరేపితులైన లేఖకులు ఈ నియామకమును గూర్చి ఎలా పలికారు?** “ఆ సంఘము” అంటూ.
2. **“ఆ సంఘము” అనేదానికి బదులు, దాన్ని గూర్చి క్రీస్తు ప్రభువు ఏమన్నారు (మత్తయి 16:18)?**
3. **నిర్వహణకు సంబంధించినంత మట్టుకు, సంఘం ఏమైయుంది (కొలస్సీ. 1:18)?**
4. **సొంతగానికి సంబంధించి, అది ఎలా మాట్లాడబడింది (ఎఫెసీ. 1:23; కొలస్సీ. 1:24)?**
5. **నడవడికకు సంబంధించి, సంఘము ఎలా వర్ణించబడింది (అపొ. 19:9, 23; 24:4)?**

### దాని సభ్యత్వాన్ని సూచించడంలో

1. **విశ్వాసానికి సంబంధించి, సభ్యులు ఎలా పిలువబడ్డారు (అపొ. 4:32)?**
2. **క్రీస్తును వెంబడించువారుగా, వారు తరచుగా ఏమని పిలువబడ్డారు (అపొ. 9:25, 38)?**
   - ఎ. అపొస్తలుల కార్యాల్లో ఈ పదము సంఘ సభ్యులకు ఎన్నిసార్లు ఉపయోగించ బడింది? 30.
   - బి. వారు ఎవరి శిష్యులైయున్నారు (అపొ. 9:1)?
   - సి. శిష్యులు “సంఘపు శిష్యులని” ఎందుకు పిలువబడలేదు?
3. **సమర్పణకు సంబంధించి, సభ్యులు ఏమని పిలువబడ్డారు (అపొ. 9:13, 41)?**
4. **నిశ్చితమైన మార్గానికి సంబంధించి, సభ్యులు ఏమని పిలువబడ్డారు (అపొ. 9:2)?**
5. **పరస్పర సంబంధం విషయంలో, వారు ఎలా వర్ణింపబడ్డారు (అపొ. 9:30; 12:17)?**
   - ఎ. అపొస్తలుల కార్యాల్లో సంఘ సభ్యులకు ఈ పదం ఎంత తరచుగా వర్తింపబడింది? 30.
   - బి. వారందరు సహోదరులైయుంటే, దేవునితో వారెట్టి సంబంధం కలిగి యుంటారు (రోమా 8:17)?

6. **క్రీస్తు యాజమాన్యం క్రింద, ప్రతి సభ్యుడు ఏమైయున్నాడు (అపొ. 16:17; ఎఫెసీ. 6:6)?**
7. **పని చేయు విభాగంగా, ప్రతి సభ్యుడు ఏమైయుంటాడు (రోమా 12:4, 5)?**
8. **సంఘ సభ్యులను గూర్చి అననీయ ఎలా మాట్లాడాడు (అపొ. 9:14)?**
9. **ప్రతి సభ్యునికి అన్నిటికన్న శ్రేష్ఠమైన పేరేమి (అపొ. 11:26)?**
   ఎ. "క్రైస్తవుడంటే" అర్థమేమి?
   బి. దేవుని మహిమపరచడానికి అందరు ఏ నామములో బాధననుభవించాలి (1 పేతురు 4:16)?

## అభివృద్ధి విషయాలలో - చేర్పులు

1. **వాక్యమును అంగీకరించినవారి విషయంలో ఏ రెండు సంగతులు చెప్పబడ్డాయి (అపొ. 2:41)?**
   ఎ. వారిని సంఘానికి ఎవరు చేర్చారు (అపొ. 2:41, 47)?
   బి. దేవుడు ఎవరిని మాత్రమే సంఘంతో చేర్చుతాడు (అపొ. 2:47)?
2. **సంఘ అభివృద్ధి తరువాత ఎలా వ్యక్తపరచబడింది (అపొ. 5:14)?**
3. **సభ్యుల సంఖ్య బహుగా విస్తరించడాన్ని గూర్చి ఎలా చెప్పబడింది (అపొ. 6:1)?**
4. **తరువాత ఏది ప్రబలమైయుంది? ఏది విస్తరించింది (అపొ. 6:7)?**
5. **బర్నబా పనిని గూర్చి ఏమి చెప్పబడింది (అపొ. 11:24)?**
6. **ఈ విషయం మరి యింకా ఎలా చెప్పబడింది (అపొ. 12:24)?**

## మార్పును గూర్చి మాట్లాడడంలో

1. **యాజకుల మార్పును గూర్చి ఎలా మాట్లాడబడింది (అపొ. 6:7)?**
2. **సమరయుల మార్పు ఎలా వర్ణించబడింది (అపొ. 8:12)?**
   ఎ. దీన్నిగూర్చి అపొస్తలుల వద్దకు వచ్చిన వర్తమానమేమి (అపొ. 8:14)?
   బి. బెరయ పట్టణంవారు వాక్యాన్ని ఎలా అంగీకరించారు (అపొ. 17:11)?
3. **లుద్దలోను, షారోనులోను కాపురమున్నవారిని ఏ మాటలు వర్ణిస్తున్నాయి (అపొ. 9:35)?**
4. **"అనేకులు" ప్రభువు తట్టు తిరగడాన్ని ఎలా వర్ణించింది (అపొ. 11:21)?**
   ఎ. మార్పు పొందడంలో, అన్యజనులందరు ఏమి చేశారు (అపొ. 26: 17, 18)?
   బి. థెస్సలొనీకయులు ఏమి చేశారు (1 థెస్స. 1:9)?
5. **కొరింథీయుల మార్పు ఎలా ప్రదర్శింపబడింది (అపొ. 18:8)?**

## సువార్త ప్రకటన యొక్క పరిపూర్ణతలో

1. **ఏమి ప్రకటించునట్టుగా శిష్యులు ఆజ్ఞాపింపబడ్డారు (అపొ. 5:20)?**
2. **చెదరిపోయిన సంఘము ఏమి చేసింది (అపొ. 8:4, 5)?**

3. ఫిలిప్పు ఏమి ప్రసంగించాడు (అపో. 8:35)? పౌలు ఏమి ప్రసంగించాడు (అపో. 9:20)?
4. పౌలు లుస్త్రలోను, దెర్బేలోను ఏమి ప్రకటించాడు (అపో. 14:7, 21)?
5. ఏమి తెలిపినట్లు పౌలు చెప్పుకున్నాడు (అపో. 20:27)?